
కులకచర్ల మండలం అంతారంలో..


యాలాల మండలం గోరేపల్లిలో ...


కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేటలో..

# ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

## గెలుపే లక్ష్యంగా.. గ్రామాల్లో కదం తొక్కుతున్న గులాబీ శ్రేణులు

తాండూరు, మే 5: బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఆదివారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో మండుతున్న ఎండను సైతం లెక్క చేయకుండా గులాబీ సైన్యం విస్తృతంగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బీజేపీ మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. అందుకు ప్రజలం దరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**యాలాల:** మరోసారి కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, మండల మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్యా ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోరేపల్లితో పాటు పలు గ్రామాల్లో తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్యతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని గ్యారెంటీలను అమలు చేసిందో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో సబ్బండ వర్ణాలకు పెద్దపీట వేసిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. బీసీ పక్షపాతి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హాజీపూర్ మాజీ సర్పంచ్ మల్లేశం, రవి తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతాయని పలువురు పేర్కొన్నారు. చౌడాపూర్, మరికల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చౌడాపూర్ మండలం విఠలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంత సాగర్, అంతారం, బొంరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. లింగంపల్లి గ్రామంలో చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింహ్మ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

**బొంరాస్‌పేట:** మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ఎంపీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బొంరాస్‌పేటలో కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, మాజీ ఉప సర్పంచ్ అంజిలయ్య, పార్టీ నాయకులు లచ్చప్ప, సుభాష్‌రావు, రామకృష్ణగౌడ్, నరేందర్, జగన్ తదితరులు ఆదివారం బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని విషయాన్ని నాయకులు ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి తెలంగాణ గళం పార్లమెంట్‌లో వినిపించాలంటే మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు


తాండూరు: జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు


చౌడాపూర్ మండలం అనంతసాగర్‌లో...


పరిగి నియోజకవర్గం చౌడాపూర్‌లో..


కులకచర్ల మండలం బొంరెడ్డిపల్లిలో ...


చౌడాపూర్ మండలం విఠలాపూర్‌లో..

## భద్రేశ్వరస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు


భద్రేశ్వర స్వామికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు, మే 5: శ్రీభావిగి భద్రేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. ఆదివారం నాటికి లక్షకు పైగా భక్తులు జాతరకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. జాతరలో వెలిసిన పలు దుకాణాలు భక్తుల కొనుగోళ్లతో కిటకిటలాడుతున్నాయి. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో పాటు పలువురు నేతలు, భక్తులు జాతరలో పాల్గొని భద్రేశ్వర స్వామికి పూజలు చేశారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి.

### ▪ సజావుగా హోం ఓటింగ్..


అడవివెంకటాపూర్‌లో హోంఓటింగ్ నిర్వహిస్తున్న అధికారులు

కులకచర్ల, మే 5 : కులకచర్ల, చౌడాపూర్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల అధికారులు హోంఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులకు, దివ్యాంగులకు గతంలో ఇంటి దగ్గరే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసిన ఓటర్ల ఇంటి దగ్గరకు వెళ్లిన అధికారులు వారి ద్వారా ఓటు వేయించారు. ఎన్నికల నిబంధనల మేరకు హోంఓటింగ్ కార్యక్రమాన్ని అధికారులు సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల ఎంఈవో అబీబ్‌హైమద్, ఎంపీడీవో రామకృష్ణనాయక్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

### ▪ కాంగ్రెస్‌లో చేరికలు..



బొంరాస్‌పేట, మే 5 : బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బొంరాస్‌పేట మండలం మెట్లకుంటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, దుద్యాల మండలం లగచెర్ల ఎంపీటీసీ భర్త రవీందర్‌రెడ్డి, మరికొంత మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. తిరుపతిరెడ్డి వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింహులుగౌడ్, శేఖర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ▪ క్యామ మల్లేశ్‌కు ఓటు వేయండి


కొంగరకలాన్‌లో ప్రచారం చేస్తున్న క్యామమల్లేశ్ కూతురు ఆరోణి కృష్ణకాంత్

ఆదిబట్ల, మే 5 : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కుమార్తె ఆరోణి కృష్ణకాంత్ కోరారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పుజంగయ్య, కార్యదర్శి పొట్టి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కల్వకోలు రవీందర్‌రెడ్డి, మాజీవైస్ చైర్మన్ కోరే కళమ్మాజంగయ్య, కౌన్సిలర్ నారని మౌనిక, సీనియర్ నాయకులు గోపగల్ల బాబులు, కాకి రవీందర్, దేవరపల్లి మహేందర్, కృపాకర్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

### 11న అమిత్ షా రాక

వికారాబాద్, మే 5: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఈ నెల 11న వికారాబాద్‌కు రానున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్‌లోని ఎస్ఏపీ కళాశాల గ్రౌండ్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే బహిరంగ సమావేశానికి అమిత్‌షాతో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి, కేపీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

పెద్దేముల్, మే 5 : మండల పరిధిలోని మంబాపూర్‌కు చెందిన మంగలి నర్సింహులు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొన్న పెద్దేముల్ సొసైటీ డైరెక్టర్ ఎస్.నారాయణ రెడ్డి ఆదివారం మంబాపూర్‌కు వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మైపూజ్, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ టి.నర్సింహులు, మాజీ డైరెక్టర్ అంజిలయ్య, శివారెడ్డి, రాములు, నర్సింహులు పాల్గొన్నారు.

### పిడుగు పాటుకు మహిళ మృతి

ఆమనగల్లు, మే 5 : పిడుగు పాటుకు ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఆమనగల్లు పట్టణానికి చెందిన కావటి లక్ష్మయ్య భార్య కావటి పద్మమ్మ (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజూలాగే పద్మమ్మ వ్యవసాయ పొలానికి వెళ్లింది. సాయంత్రం వర్షం కురియడంతో పాటు పిడుగు పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

## ప్రశాంతంగా నీట్ పరీక్ష


పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న సిబ్బంది

కడ్తాల్, మే 5 : మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సీనియర్ సెకండరీ స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్షను నిర్వహించారు. మొత్తం 1008 మంది విద్యార్థులకు 972 మంది హాజరయ్యారని పరీక్ష కేంద్రా పరిశీలకులు అజయ్‌కుమార్, రఘువీర్‌గుప్తా, సంగీత, సెంటర్ సూపరింటెండెంట్ రంగారావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ▪ ఘనంగా బోనాలు..



బొంరాస్‌పేట, మే 5 : మండలంలోని మెట్లకుంట గ్రామంలో ఆదివారం గుట్టమీది మైసమ్మ తల్లికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా దేవాలయానికి చేరుకుని గుడిచుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాకాలంలో సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, సుఖ సంతోషాలతో ఉండాలని మహిళలు, ప్రజలు అమ్మవారిని ప్రార్థించారు. మాజీ సర్పంచ్ కావలి నారాయణ, నర్సింహులు, కృష్ణ పాల్గొన్నారు.

## జేపీ దర్గాలో మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రార్థనలు


జేపీ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

కొత్తూరు, మే 5 : బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి జేపీ దర్గాలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. దర్గా అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని చెప్పారు. అనంతరం ఆయన దర్గా పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ అజయ్‌నాయక్ మిట్టు నాయక్, గోపాల్‌నాయక్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.58.86లక్షల నగదు స్వాధీనం


ఆదిబట్ల పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

ఆదిబట్ల, మే 5 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆదివారం రూ.58లక్షల 86వేల 662 నగదును స్వాధీనం చేసు కున్నామని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఏరోసిటీ సమీపంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వద్ద తనిఖీ చేస్తుండగా ములుగు జిల్లా కన్నాయిగూడెంకు చెందిన పల్లా శ్రీకాంత్ నగదును తనలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూయించలేదని తెలిపారు. ఈ విషయమై గ్రీవెన్స్ సెల్, ఐటీ విభాగానికి సమాచారం చేరవేశామని అన్నారు.

### బీఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు

నందిగామ, మే 5 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో ఆదివారం జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, సర్పంచ్‌ల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు బాధ పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకుంటామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, సీనియర్ నాయకులు జిల్లెల జనార్దన్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, నర్సింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి

### సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీవీ రాఘవులు

యాచారం, మే5: కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. మండలంలో భువనగిరి సీపీఎం అభ్యర్థి పర్యటన ఆదివారం కొనసాగింది. మంథన్ గౌరెల్లి, మాల్, తమ్మలోనిగూడ, తక్కళ్లపల్లి, మేడిపల్లి, నానక్‌నగర్, నల్లవెల్లి, చింతపట్ల, యాచారం తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు మాట్లాడుతూ..దేశంలో బీజేపీని గద్దె దించడమే ప్రధాన లక్ష్యమ న్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, దేశంలో నరేంద్రమోదీ అసమర్థ పాలన కు సామాన్య ప్రజలు బలైపోతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి జాహంగీర్ మాట్లాడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, జాన్‌వెస్లీ, రామచంద్రయ్య, భాస్కర్, యాదయ్య, నర్సింహ, అంజయ్య, బ్రహ్మయ్య, తావునాయక్, పెద్దయ్య, అరుణ ఉన్నారు.

#### బీజేపీ తీరు దేశానికే ప్రమాదకరం

ఇబ్రహీంపట్నం, మే 5 : బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేయాలని యోచిస్తోందని బీవీ రాఘవులు అన్నారు. ఆదివారం ఇబ్ర హీం పట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం తీరు దేశానికి ఎంతో ప్రమాదకరమని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతుందన్నారు. ఉపాధిహామీ పథకం రద్దుచేసే యోచనలో ఉన్న దని పేర్కొన్నారు. తెలంగాణకు ఇస్తామన్న బయ్యారం ఉక్కుపరిశ్రమ, వరంగల్‌లో రైల్వేకోచ్‌సెంటర్లు మరిచిపోయిందన్నారు. అలాగే, ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేస్తామని ప్రకటించి, హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ ప్రయత్ని స్తోందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి భాస్కర్, పార్టీ రాష్ట నాయకులు సామేల్, జగదీశ్, జంగ య్య, బుగ్గరాములు పాల్గొన్నారు.

## కాముని చెరువులో చేపలు మృతి


చిత్తాపూర్‌లో ఎండ తీవ్రత తట్టుకోలేక చనిపోయిన చేపలు

మంచాల, మే 5 : మండల పరిధిలోని చిత్తాపూర్ సమీపంలోని కాముని చెరువులో ఉన్న చేపలు ఎండ తీవ్రతను తట్టుకోలేక ఆదివారం మధ్యాహ్నం మృత్యువాత పడ్డాయి. ఈ చెరువులో మత్స్య కార్మికులు ఉపాధి పొందేందుకు చేపపిల్లలను వదిలారు. చేపలు పట్టే సమయంలో కాముని చెరువులో నీటి శాతం తగ్గడంతో చేపలు ఎండ తీవ్రతకు పట్టుకోలేక మృతి చెందాయని కార్మికులు వాపోయారు. దాదాపు రూ.లక్షన్నర విలువ చేసే చేపలు మృతి చెందాయని తెలిపారు. ఉపాధి కోల్పోయామని ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్య కార్మిక సంఘం నాయకులు జిలమోని చంద్రయ్య, గొరైంకల కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

### కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..

కులకచర్ల, మే 5 : కులకచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కులకచర్ల మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

**CITATION**

**IN THE COURT OF PRIL. CIVIL JUDGE AT CHINCHOLI**
**O.S No. 122/ 2019**

**Sukkurubee W/o Moulanpatel** age: 60 years, occupation: household and agriculture R/o Benkepalli village Tq. Chincholi Dist. Kalaburagi now residing at T. Bommanhalli Tq. Sedam Dist. Kalaburagi **Plaintiff..**

**VERSUS**

1] **Agapatel S/o Late. Maheboob Patel** age:55 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur.
2] **Soukathpatel S/o Late. Maheboob Patel** age: 50 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
3] **Anwarbeg W/o Rahimathbeg** age: 55 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
4] **Rehana Beg W/o Manavar Beg** age: 50 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
5] **Yahiya Begum D/o Manvar Beg** age: 22 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
6] **Fakrunisa D/o Manvar Beg** age: 23 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
7] **Zaheerbeg S/o Rahimathbeg** age: 60 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
8] **Ashwar Beg W/o Late. Rahimathbeg** age: 45 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
9] **Rashid Beg S/o Rahemathbeg** age: 53 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
10] **Sarvarbeg S/o Mrutuzabeg** age: 63 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
11] **Doulathbeg S/o Rahemathbeg** age: 60 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
12] **Mirza Usman S/o Mruthunza Beg** age: 53 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur
13] **Amzadbeg S/o Mrutunza Beg** age: 48 years, occupation: agriculture R/o Benakanhalli Tq. Chincholi now residing at Nizamshahi Darga Tadbad Galli Old Tandur

**Defendants..**

To,
**Defendants No.1, and 4 to 6**

Whereas the above named plaintiff has instituted against the defendants **suit partition and separate possession and correction of revenue records** summons / notices sent through court and also RPAD returned unserved as your are intentionally to avoding to receive the same.

Hence you deefendnats are hereby directed to appear in this court in person or by pleader duly instructed to answer all materials questions, relating to the case or accompanied by in person or by pleader able to answer in the above matter on **18/06/24 at 10.30 AM** failing which the matter will be determined according to law.

Take notice that in default of your appearance on the day mentioned above the case will heard and decided in absence you according to law.

Given under my hand and the seal of this court the 2nd day of May 2024

Sd/- **Shashikanth S. Adki**
**Advocate, Chincholi**

By order of the court
**Chief Ministerial Officer**
**Pril Civil Judge at Chincholi**